- పాక్ సైన్యంపై బలూచ్ మెరుపు దాడి
- 31 లక్షలొద్దు.. కట్నం తిరిగిచ్చిన వరుడు
- కొండల్లో నడుస్తుంటే కోట్ల నిధి లభ్యం
- ఆస్ట్రేలియా ఎన్నికల్లో లేబర్ పార్టీ గెలుపు!

-లోపలి పేజీల్లో...



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


ఆదివారం SUNDAY 4.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ǁ సంచిక (Issue): 329 ǁ వెల (Price) రూ.8.00


సప్తమి

ఆదివారం, సూర్యోదయం: 5-49, సూర్యాస్తమయం: 6-37. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి ఉదయం 7-20 వరకు, తదుపరి అష్టమి. నక్షత్రం: పుష్యమి పగలు 12-54 వరకు. వర్జ్యం: రాత్రి 2-16 నుంచి తెల్లవారుజామున 3-56 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-00 నుంచి సాయంత్రం 6-36 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-54 నుంచి సాయంత్రం 5-45 వరకు. అమృతకాలం: ఉదయం 6-24 నుంచి ఉదయం 8-01 వరకు. వాస్తు కర్తరి ప్రారంభం.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# తూకంలో కోత.. అన్నదాతకు వేత



## రోడ్డుపైనే బస్తాలు

ఎండనకా వాననకా కష్టపడి పండించిన వడ్లను అమ్ముకునేందుకు రైతులు గోస పడుతున్నారు. సన్నాలు తప్ప దొడ్డు వడ్లు కొనబోమని కొనుగోలు కేంద్రాల్లో తెగేసి చెప్పడం.. మిల్లర్ల వద్దకు పోతే అక్కడా కొనకపోవడంతో దిగాలు చెందుతున్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం పెదిరిపాడు రోడ్డులో ఓ మిల్లు వద్ద శనివారం ధాన్యం లోడుతో బారులు తీరిన ట్రాక్టర్లు



## వరదలోనే వడ్లు

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ జాప్యం కారణంగా కేంద్రాల్లో నిల్వ చేసిన వడ్లు అకాల వర్షాలకు తడిసిపోయి అన్నదాతలకు మరింత నష్టం వాటిల్లుతున్నది. శనివారం కురిసిన వర్షానికి రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మార్కెట్ యార్డులో వరదలో కొట్టుకుపోతున్న ధాన్యం

### క్వింటాలు ధాన్యంలో 5 కిలోల కోత

### తరుగు పేరిట రైతుల నిలువు దోపిడీ

### తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతలు

### ఒక్క కరీంనగర్ జిల్లాలోనే తరుగు పేరిట రూ.9 కోట్ల విలువైన వడ్లు హాంఫట్

- పట్టించుకోని అధికారులు.. కన్నెత్తి చూడని పాలకులు
- పలుచోట్ల రోడ్డెక్కిన రైతులు.. వెల్లువెత్తిన నిరసనలు
- దొడ్డు వడ్లు కొనబోమంటున్న సెంటర్ల నిర్వాహకులు
- మిల్లుల వద్ద వడ్ల లోడుతో బారులు తీరిన వాహనాలు
- అకాల వర్షానికి కేంద్రాల్లో తడిసిపోతున్న ధాన్యం

దుక్కి దున్నింది మొదలు పంట పండించే దాకా గొడ్డు కష్టం చేస్తున్న రైతుకు చివరికి ఆ పంటను అమ్ముకుందామన్నా అరిగోస తప్పడం లేదు. ఓ వైపు అనేక కొర్రీలతో సర్కారు ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం చేస్తుండగా మరోవైపు 'తరుగు' పేరిట ఆయా సెంటర్ల నిర్వాహకులు అన్నదాతలను నిలువుదోపిడీ చేస్తున్నారు. క్వింటాలుకు 5 కిలోల వడ్లను తరుగు పేరిట కోత పెడుతున్నారు. ఇలా ఒక్క కరీంనగర్ జిల్లాలోనే ఇప్పటి వరకు రూ.9 కోట్లపైగా విలువైన ధాన్యం తరుగు పేరిట మిల్లులకు చేరినట్టు తెలుస్తుండగా ఇక రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. ఇక దొడ్డు వడ్లను కొనేందుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిరాకరిస్తుంటే విధిలేక రైతులు వడ్ల బస్తాలను మిల్లుల వైపు తరలిస్తున్నారు. అక్కడా మిల్లర్లు ససేమిరా అంటుండటంతో ట్రాక్టర్లు, లారీలతో రోడ్లపైనే బారులు తీరాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు శనివారం సైతం కురిసిన అకాల వర్షానికి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని సెంటర్లలో ధాన్యపు రాశులు తడిసి ముద్దయ్యాయి.

› 5




## 10 బోర్లు.. రూ.10 లక్షల అప్పు

చుక్క నీటి జాడ లేక యువ రైతు కన్నీళ్లు

అప్పులు మీద పడి ఆవేదన.. మనస్తాపంతో ఆత్మహత్య

కామారెడ్డి జిల్లా సంగమేశ్వర్‌లో విషాదం › 5

## అప్పులబాధతో ఎరువుల వ్యాపారి ఆత్మహత్య

- దిగుబడులు లేక బకాయిలు చెల్లించని రైతులు..
- అప్పులు కట్టలేక మార్క రాజేందర్ బలవన్మరణం
- భూపాలపల్లి జిల్లా శ్రీనివాసపల్లిలో విషాదం ›5

## కాంటాలు పెడతలేరు


- వారాల తరబడి కేంద్రాల్లోనే వడ్లు
- కాంటా అయినా మిల్లులకు పంపుతలేరు
- కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు లేవు
- కలెక్టర్లూ పట్టించుకోవట్లే: ప్రభుత్వ విప్
- యాసంగి బోనస్ ఎవరికీ ఇవ్వలేదు: కడియం

› 5

## మరో 3 రోజులు వర్షాలు

7 జిల్లాల్లో భారీగా కురిసే అవకాశం › 5

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



## పత్తి కొనుగోళ్లలో అక్రమాలు?

ఎన్నడూ లేని విధంగా భారీగా టీఆర్‌ల జారీ.. ఆ 54 వేల టీఆర్ జారీలోనే అసలు కథ!

- 54 వేల మంది రైతులకు తాత్కాలిక రిజిస్ట్రేషన్లు.. వీరిలో కేవలం 10 వేల మందే అసలు రైతులు
- మిగతావాళ్లంతా మిల్లులు, ట్రేడర్ల సంబంధీకులే.. జారీలో ఏఈవో, ఏవో, కార్యదర్శుల చేతివాటం
- రైతుల నుంచి క్వింటాల్ 5-6 వేల ధరకు కొని నకిలీ టీఆర్‌లతో సీసీఐకి రూ.7,521కి విక్రయం
- పత్తి పొడవు తేల్చడంలోనూ మాయాజాలం.. తక్కువ పొడవున్నా ఎక్కువ చూపి అధిక ధర చెల్లింపు

› 5



## ఇది 3వేల కోట్ల స్కాం

60 వేల ఫేక్ టీఆర్ నంబర్లతో రైతులకు మోసం

- నిరుడు దీపావళినాడే హైదరాబాద్ కేంద్రంగా బీజం
- స్కాంలో ప్రభుత్వ పెద్దలు, సీసీఐ అధికారుల హస్తం
- ట్రేడర్లు, బ్రోకర్ల ఖాతాల్లోకి రూ. 3,000 కోట్లు › 5
- ఏడుగురు మార్కెటింగ్ కార్యదర్శులపై వేటే నిదర్శనం
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సంచలన ఆరోపణలు



## రైతుబీమా కిస్తీ కట్టరా?

- ఫిబ్రవరి ప్రీమియం మే నెల వచ్చినా చెల్లించలేదేం?
- రైతుబీమాను సర్కారు నిర్వీర్యం చేయడం దుర్మార్గం
- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. రైతులకు శాపం › 5
- రూ.775 కోట్ల ప్రీమియం వెంటనే చెల్లించాలి: హరీశ్

## నేడు నీట్ యూజీ

ఒక తప్పుడు జవాబుకు ఒక మార్కు కోల్పోయినట్టే

కాపీయింగ్ అరికట్టేందుకు ఏఐ వినియోగం › 9



## గోవా గుడిలో తొక్కిసలాట

ఏడుగురి మృతి.. › 9

80 మందికి గాయాలు

ఉపాధిలేక బతుకు భారమై

## సిరిసిల్లలో మరో నేతన్న ఆత్మహత్య

› 3

## నేతన్న రుణమాఫీపై నీలినీడలు

కమిటీ ఏర్పాటుచేస్తూ మార్గదర్శకాలు విడుదల › 3

కాలయాపన కోసమే కమిటీలంటూ నేతన్నల ఆగ్రహం

లబ్ధిదారుల సంఖ్యను తగ్గించేందుకేనంటూ మండిపాటు


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Venkobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 66 | Ex Farm Live Bird kg 140 | Dressed with Skin kg 235 |
| | Retail Live Bird kg 162 | Skin Less kg 267 |

Conditions Apply

Issued in the interest of consumers


- నేను కాంగ్రెస్ కార్యకర్తనే.. నాకూ ఇల్లియ్యలే..



'నేను కాంగ్రెస్ కార్యకర్తనే. పార్టీ అధికారంలోకొస్తే ఇందిరమ్మ ఇల్లు వస్తదని ఆశపడ్డ. డోర్నకల్ ఎమ్మెల్యేగా రాంచంద్రునాయక్ గెలవగానే కురవి వీరభద్రస్వామికి తలనీలాలిచ్చిన.. నాకు మాత్రం ఇల్లు ఇయ్యలే' అని మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారానికి చెందిన చల్లమల్ల సోమయ్య ఆవేదన వ్యక్తంచేస్తున్నాడు. తనకు ఇల్లివ్వాలని మొరపెట్టుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం రేగళ్లతండాలో శనివారం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలుపుతున్న గిరిజనులు

# విస్తీర్ణం పెరిగితే కేంద్రసాయం కట్!

మాటమార్చిన రాష్ట్ర ప్రభుత్వం.. ఇందిరమ్మ ఇల్లు 600 చ.అ. దాటొద్దంటూ షరతు.. అయోమయంలో లబ్ధిదారులు

ఇందిరమ్మ ఇండ్ల వైశాల్యాన్ని కుదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అకస్మాత్తుగా నిర్ణయం తీసుకోవడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. మొదట 350 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా నిర్మించుకోవచ్చని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం, తాజాగా 600 చదరపు అడుగులకు మించరాదని, ఒకవేళ మించితే ఇంటి నిర్మాణం ప్రారంభమైనా రద్దుచేస్తామని స్పష్టం చేసింది. కేంద్ర నిబంధనలే ఇందుకు కారణమని తెలిసింది. కేంద్ర నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణం లేకుంటే ఆర్థికసాయం అందే అవకాశం లేదు. ఈ నేపథ్యంలోనే రేవంత్ ప్రభుత్వం అకస్మాత్తుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

హైదరాబాద్, మే 3(నమస్తే తెలంగాణ): నిరుపేదలకు మాత్రమే ఇండ్లు మంజూరయ్యేలా కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై నిబంధనలను రూపొందించింది. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నది. పీఎంఏవై (అర్బన్), పీఎంఏవై (గ్రామీణ్) పేరుతో రెండు విధాలుగా కేంద్రం ఈ పథకాన్ని అమలు చేస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో యూనిట్‌కు రూ. 1.2 లక్షలు, కొండ ప్రాంతాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలకు › 2వ పేజీలో

# పాక్ దిగుమతులపై నిషేధం

ఆంక్షలు ఉధృతం చేసిన భారత్

పార్సిళ్లు, మెయిళ్లు నిలిపివేత

ఆ దేశ నౌకల ప్రవేశంపై నిషేధం

**ఉగ్రవాదులను వదలం: మోదీ**

వారిపై తిరుగులేని చర్య తప్పదు

**సరిహద్దుల్లో పాక్ రేంజర్ అరెస్ట్**

అక్రమ చొరబాటుకు యత్నం




పాకిస్థాన్‌ను అన్ని విధాలా కష్టాల్లోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్న భారత్ శనివారం ఆ దేశ దిగుమతులపై నిషేధం విధించింది. ఆ దేశ నౌకలు మన నౌకాశ్రయాల్లోకి రాకుండా నిషేధించింది. మరోవైపు ఉగ్రవాదుల పని పట్టకుండా ఊరుకోబోమని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. యుద్ధానికి తాము సిద్ధంగా ఉన్నామని భారత నేవీ ప్రకటించింది. అయితే పాక్ మాత్రం భారత్‌పై ఇంకా అక్కసు వెళ్లగక్కుతున్నది. సింధు నదిపై ఏవైనా నిర్మాణాలు చేపడితే వాటిని ధ్వంసం చేస్తామని ఆ దేశ రక్షణ మంత్రి ఆసిఫ్ భారత్‌ను హెచ్చరించారు. › 9



# ఇండ్లకు అనుమతి ఏది?


టీజీ బీపాస్‌ను నిలిపివేశారు.. బిల్డ్‌నౌ ఓపెన్ కావడం లేదు

ఇండ్ల నిర్మాణ అనుమతులు అందక నెల రోజులుగా అవస్థలు

హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇండ్ల నిర్మాణ కలలు కల్లలైపోతున్నాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఆన్‌లైన్‌లో ఇండ్ల నిర్మాణ అనుమతులు ఇచ్చిన టీజీబీపాస్‌ను ఆకస్మికంగా మూసివేశారు. దానిస్థానంలో కాంగ్రెస్ సర్కారు కొత్తగా బిల్డ్‌నౌ పోర్టల్ తీసుకొచ్చింది. కానీ, అది సక్రమంగా పనిచేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజులుగా భవన నిర్మాణ అనుమతులు రాక ప్రజలు అవస్థలు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఈ శాఖను నిర్వహిస్తున్నప్పటికీ, సమస్యలు పరిష్కారం కావడం లేదు. బిల్డ్‌నౌ యూజర్ ఫ్రెండ్లీగా పనిచేస్తుందని, › 2వ పేజీలో

# పైసలిచ్చుకో.. పోస్టింగ్ పుచ్చుకో!

- దక్షిణ డిస్కంలో కీలకమైన డీఈ పోస్టులకు లంచాలు
- ఒక్కో పోస్టింగ్‌కు రూ.25 లక్షల నుంచి రూ.40 లక్షలు
- ఎక్కడైనా పోస్ట్ ఖాళీ కాకముందే కర్చీఫ్ వేస్తూ పైరవీలు
- విద్యుత్తు సంస్థల్లో యథేచ్ఛగా అక్రమ పోస్టింగ్స్ దందా?



హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ): ఆరోపణలున్నా.. డోంట్‌కేర్. ఏసీబీ కేసులున్నా పట్టింపేలేదు. ఆంధ్రా నేపథ్యమున్న అధికారులు ఎవరైనా ఫర్వాలేదు. పైసలిచ్చుకో.. పోస్టింగ్ పుచ్చుకో అన్నట్టుగా విద్యుత్తు సంస్థల్లో దందా నడుస్తున్నదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్దల అండదండలతో ఆంధ్రా అధికారులకు కీలక స్థానాలు లభిస్తున్నాయని, తెలంగాణ అధికారులకు అన్యాయం జరుగుతున్నదని తెలుస్తున్నది. ఏసీబీ కేసులున్న వారికి కూడా ఫోకల్ పోస్టులు కట్టబెడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా దక్షిణ డిస్కం పరిధిలో › 2వ పేజీలో

ఆర్టీసీ సమ్మెపై

# యాజమాన్యం హ్యాండ్సప్

కార్మికుల సమ్మెకు మిగిలింది రెండ్రోజులే

చర్చలకు ఆహ్వానించకపోతే సమ్మె తథ్యం : సంఘాలు



హైదరాబాద్, మే 3 (నమస్తే తెలంగాణ): ఆర్టీసీ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపుపై సంస్థ యాజమాన్యం చేతులెత్తేసినట్టు తెలుస్తున్నది. కార్మిక సంఘాలు ఇచ్చిన నోటీసు ప్రకారం సమ్మెకు ఇంకా రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం లేదా సోమవారం ఉదయం ప్రభుత్వం చర్చలకు పిలుస్తుందని భావిస్తున్నా ఆర్టీసీ యాజమాన్యం నుంచి ఆ దిశగా ఎటువంటి సంకేతాలు వెలువడటం లేదు. దీంతో సమ్మె తథ్యమనే భావన నెలకొన్నది. అయితే, సమ్మెపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆర్టీసీ యాజమాన్యంతో మాట్లాడినట్టు ఓ వర్గం › 2వ పేజీలో

## ఉపాధి ఉద్యోగుల సమ్మె సైరన్

రాష్ట్రవ్యాప్తంగా ఎస్‌ఆర్‌డీఎస్ సిబ్బంది నిరసనలు

నేడు, రేపు మంత్రులకు వినతిపత్రాల సమర్పణ › 6

డిమాండ్లు నెరవేర్చకుంటే మే 20 తర్వాత సమ్మె

సర్కారుకు ఎస్‌ఆర్‌డీఎస్ ఉద్యోగ జేఏసీ హెచ్చరిక

## సర్కారు 'భద్రత'ను నమ్మలేం.. హెల్త్ పాలసీ తీసుకోండి

టర్మ్ పాలసీ కూడా తీసుకుంటే.. మరింత ఉత్తమం › 2

పోలీసుశాఖ సిబ్బందికి ఉన్నతాధికారుల సూచనలు

ఆరోగ్య భద్రత కార్డు ద్వారా అందని ప్రైవేటు వైద్యం

నిధుల విడుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రజాప్యం

సర్కార్ స్కీమ్‌పైనే ఆధారపడొద్దని అధికారుల సలహా

## ఈ నెలలోనూ వేతనాలు ఆలస్యమే

మానసికంగా, ఆర్థికంగా సిద్ధంగా ఉండండి › 2

అధికారుల నుంచి హోంగార్డులకు ఆదేశాలు